ChimataMusic.com
Patha Patala Parnasala

# తేట తేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా

చిత్రం: ప్రేమనగర్ (1971)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

తేట తేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా..

తేరులా.. సెలయేరులా.. కలకలా.. గలగలా..

కదలి వచ్చింది కన్నె అప్సర..

వచ్చి నిలిచింది కనుల ముందర

ChimataMusic.com

తేట తేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా..

తేరులా.. సెలయేరులా.. కళకళా.. గలగలా..

Patha Patala Parnasala

కదలి వచ్చింది కన్నె అప్సర..

వచ్చి నిలిచింది కనుల ముందర

చరణం 1:

తెలుగువారి ఆడబడుచు ఎంకిలా.. ఎంకి కొప్పులోని ముద్దబంతి పువ్వులా

ఆ ఆ.. తెలుగువారి ఆడబడుచు ఎంకిలా.. ఎంకి కొప్పులోని ముద్దబంతి పువ్వులా

గోదారి కెరటాల గీతాల వలె నాలో పలికినది.. పలికినది.. పలికినది..

చల్లగా.. చిరుజల్లుగా.. జలజలా.. గలగలా

కదలి వచ్చింది కన్నె అప్సర..

వచ్చి నిలిచింది కనుల ముందర

తేట తేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా..

చరణం 2:

రెక్కలొచ్చి ఊహలన్ని ఎగురుతున్నవి.. ప్రేమమందిరాన్ని చుక్కలతో చెక్కుతున్నవి

రెక్కలొచ్చి ఊహలన్ని ఎగురుతున్నవి.. ప్రేమమందిరాన్ని చుక్కలతో చెక్కుతున్నవి

లోలోన నాలోన ఎన్నెన్నో రూపాలు వెలిసినవి.. వెలిసినవి.. వెలిసినవి..

వీణలా.. నెరజాణలా.. కలకలా.. గలగలా..

కదలి వచ్చింది కన్నె అప్సర..

వచ్చి నిలిచింది కనుల ముందర

తేట తేట తెలుగులా.. తెల్లవారి వెలుగులా..

ChimataMusic.com
Patha Patala Parnasala